



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 21 మే 2025 పేజీలు 11


## లక్షల్లో జీతాలు

# విధులకు ఎగనామం



మర్పల్లి మేజర్‌న్యూస్ (మే20) నేడు విద్యుత్ లేకుంటే ముద్ద కూడ దిగనీ ఈ రోజులుకొందరు విద్యుత్ సిబ్బంది లక్షల్లో జీతాలు పుచ్చుకుంటూ పై అధికారులను చేతుల్లో పెట్టుకుని విధులకు ఎగనామం పెడుతూ జీతాలు సైతం పూర్తిగా తీసుకుంటూ తములఘ్జరీ జీవితాలను అనుభవిస్తుంటే కింది స్థాయి సిబ్బంది(ర్టీజన్లు)మాత్రం రేయనక పగలనక రాత్రీం బవళ్ళు విధులు నిర్వయిస్తూ వినియేగదారులకు వెలుగు నిస్తూన్నారనేది జగమెరిగినసత్యం.మర్పల్లి మండలంలో ఏ.ఈ,2లేన్ఇన్స్‌పెక్టర్లు,3 లైన్‌మెన్‌లు,8 మంది ఆర్టీజన్లు విధులు నిర్వయిస్తూన్నారు.కొందరు మండల స్థాయి సిబ్బంది

- విద్యుత్ శాఖలో నిర్లక్ష్యం
- ఆర్టిజన్ల ఉసురుతీస్తున్న సిబ్బంది
- ఆర్టీజన్లు లేకుంటే కరెంటు లేదు

విధులకు ఎగనామం పెడుతూ పై స్థాయి అధికారులకు చేతులు తడుపుతూ తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని అప్పుడప్పుడు చుట్టపు చూపుగా మిగతా 2లో

## అథారిటీ సమావేశంలో మంత్రితో పాల్గొన్న ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 20) : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్క అధ్యక్షతన నిర్వహించిన వాల్టా రాష్ట్రస్థాయి అథారిటీ సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. తెలంగాణ వాటర్ లాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ 2002కు అనుగుణంగా జిల్లాస్థాయి అథారిటీలో ఏర్పాటు, పర్యావరణం, సహజ వనరుల పరిరక్షణ కోసం ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, టీజీ వోల్టా ఫండ్ ఏర్పాటు, అధిక నీటి వినియోగ గ్రామాల నోటిఫికేషన్ తదితర అంశాలపై మంత్రితో కలిసి ఎమ్మెల్యే చర్చించారు.

## ఇక్కడ ఉండేది గృహాలా... ఇల్లీగల్ పరిశ్రమలా





- రాత్రింబవళ్లు ధ్వని కాలుష్యంతో ఇబ్బంది పెడుతున్న పరిశ్రమలు
- బతుకుదెరువు అంటున్న స్థానిక ప్రజలు
- ఇండ్ల మధ్యల వెలుస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 20): వివరాలు 2లో

## త్వరలో బీసీ బాలుర వసతి గృహ భవన నిర్మాణం చేపడతాం

- రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత
- శిథిలావస్థలో ఉన్న బీసీ వసతి గృహాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే



ఆమనగల్లు, మేజర్ (న్యూస్ మే 20) ఆమనగల్లు పట్టణంలో శిథిలావస్థలో ఉన్న బీసీ బాలుర వసతి గృహా నిర్మాణాన్ని చేపట్టి అందుబాటులోకి తెస్తాం అని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు చెప్పారు. మంగళవారం ఆమనగల్లు పట్ట ణంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వసతిగృహా భవనాన్ని వారు సందర్శించారు.

మిగతా 2లో

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం



లారిని ఢీ కొట్టడంతో నుజ్జునుజ్జు అయిన బస్సు.

- లారీని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు
- నలుగురు మృతి ఇద్దరు పరిస్థితి విషమం - 20 మందికి గాయాలు
- విందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘటన
- ఘటన సమయంలో బస్సులో నవ
- హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై ప్రమాదం

పరిగి,మేజర్ న్యూస్ (మే 20): వివరాలు 3లో

# ఇక్కడ ఉండేది గృహాలా... ఇల్లీగల్ పరిశ్రమలా





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 20): జల్ పల్లి మున్సిపాలిటీ ఇంద్ర గాంధీ సొసైటీ సర్వేనెంబర్ 234 లో ఉన్న గృహ నివాస స్థావరాలలో కొన్ని ఇల్లీగల్ పరిశ్రమలు వెలిసి, విచ్చలవిడిగా ధ్వని కాలుష్యాన్ని పెంపొందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నగర శివారు ప్రాంతమైన జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ పరిధి సర్వేనెంబర్ 234 లో ఇందిరాగాంధీ సొసైటీ ఉంది. అక్కడ స్థానికంగా గృహాలకి అనుమతి ఉండగా, కొంతమంది అధికారుల, నాయకుల అండదండలతో అక్కడ కొన్ని పరిశ్రమలు వెలిసి, స్థానికంగా ఉన్న గృహ నివాసంలో ఉండే ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అక్కడ ఉన్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రింబవళ్లు ధ్వని, శబ్ద, వాయు కాలుష్యాలతో 24 గంటలు పరిశ్రమలు నడవడంతో స్థానికంగా ఉన్న జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడో జనవాసాలకు దూరంగా ఉండే పరిశ్రమలు, జన వాసాల మధ్య వెలిసి తీవ్ర ధ్వని, వాయు, శబ్ద కాలుష్యాలతో స్థానికుల అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పలుమార్లు మున్సిపల్ అధికారులకు, పోలీసులకు, ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసిన వాటిపై చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంద్ర సొసైటీ నుండి తమనైన పంపించేయండి, లేదంటే పరిశ్రమలనైన కొనసాగించండి అని వేడుకుంటున్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే ఇక్కడ ప్రజలు బతుకుదెరువు అంటూ జీవించలేని పరిస్థితిలో ఉన్నామంటూ వేడుకుంటూ, మా పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అధికారులు అర్థం చేసుకోవాలని దీనంగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలు కూల్చేందుకు హైడ్రా లాంటివి తెచ్చి గొప్ప పేరు తెచ్చుకున్నారే తప్ప తమలాంటి వారి గోడును పట్టించుకునే వారు కరువయ్యారని అర్జీ పెట్టుకుంటున్నారు. ఇంద్ర సొసైటీలో గృహాలకు ఉన్న వసతులు సరైన రీతిలో లేకున్నా,అక్కడి ప్రజలు నివాసం ఉంటూ, అక్రమంగా వెలుస్తున్న పరిశ్రమలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, పరిశ్రమలకు సంబంధించిన ఉన్నత అధికారులు, విద్యుత్ కు సంబంధించిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారే తప్ప, తమను రక్షించేందుకు తమ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, హైడ్రాకు సంబంధించిన అధికారులు జల్ పల్లి మున్సిపాలిటీ ఇంద్ర సొసైటీలో అక్రమంగా వెలిసి ధ్వని, వాయు, కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉన్న ప్రజలు వేడుకుంటున్నారు.

# చౌదరి గూడెంలో మహిళా కమిటీని ఏకగ్రీవ ఎన్నిక



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:21): మండల కేంద్రము లో మంగళవారం నాడు సాయంత్రం మండల మహిళల అధ్యకషురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ పాల్గొన్నారు. ఈ కమిటీ అధ్యక్షురాలిగా సుంకరి లక్ష్మి. అలుగొండ లలిత. ప్రధానకార్యదర్శి గా బొడ ము పాటి వసంత. కార్యదర్శిగా గొల్ల నాగమణి. కోశాధికారిగా సాజిత. లను ఏక గ్రివంగ ఎన్నుకొన్నట్టు జయ శ్రీకాంత్ తెలిపారు. అనంతరం జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ యాదవ్ మాట్లాడుతూ మన బి సి లు అన్ని రంగాలలో ముందు ఉండాలని రాజకీయ పరంగా కానీ మనలో చైతన్యము పెరగాలని మహిళలూ అందరూ కలిసి అన్నింటిని మించి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు ప్రత్యామ్నాయం నగ మనం భయపడకుండా ముందడుగు వేయాలని ఆయన తెలిపారు. మనం భవిష్యత్ తరాలకు మన పిల్లలకు మంచి గుర్తింపు ఇస్తుందని ఆయన తెలిపారు. ఆ గ్రామ పెద్దలు మాజీ జెడ్ పి టి సి. మాజీ సర్పంచ్ మచ్చ సుధాకర్ రావు. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్. మసుల సతయ్య. ఇలిటం రమేశ్. పొట్టి బానుప్రకష్. పొట్టి కుమార్. జిల్లా ఉపాధ్యక్షుడు పశువుల ప్రశాంత్. జువ్వ సుధాకర్. సదర్ శ్రీనివాస్. వరప్రసాద్. కత్తి శేకరప్ప. బాస వరలక్ష్మి. మేకల వెంకటేష్. భుషం నరేష్. జక్కుల జలజ. భాగ్యలక్ష్మి. ప్రవంతి రాజు. చెన్న బాలరాజు. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్నదానం చేయడం అభినందనీయం



ఆమనగల్లు మేజర్ (న్యూస్ మే 20)ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం విక్రయానికి విచ్చేసిన రైతులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంగళవారం రైతులు తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మార్కెట్ చైర్ పర్సన్ గీత నరసింహ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 16 రోజులుగా రైతులకు అన్నదానం చేసి తమ ఇబ్బందులను తొలగించిందని వారుపేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణ, ఫరీద్, మహేష్, విజేందర్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది శరత్, కిరణ్, వినోద్, రాములు, గౌస్, పారిశుద్ధ్య కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి క్లాస్మేట్స్ సహాయం



ఆమనగల్లు, (మేజర్ న్యూస్ మే 20)ఆమనగల్లు బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి 1985– 86 బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన క్లాస్ మేట్ లక్ష్మారెడ్డి కి 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు మంగళవారం ఆయనను పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండే కార్ యాదిలాల్, బాల్యమిత్రులు ఎంగలి రఘు, కోట రాములు, నిరంజన్, రాములు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బీసీ బాలుర వసతి గృహ భవన నిర్మాణం చేపడతాం



***మొదటిపేజీ తరువాయి...***

గత ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న భవనాన్ని వినియో గంలోకి తేవాలని మాజీ సర్పంచ్ గుర్రం కరుణ శ్రీ కేశవులు వినతి మేరకు స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో మాట్లాడగా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశవ్ రావు వసతి గృహ భవనానికి చేరుకొని ప్రస్తుతం బీసీ భవనానికి 21 గుంటల భూమి ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ బీసీ గురుకుల భవన, బీసీ వసతిగృహ నిర్మాణానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీ, ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వసుపుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు, నాయకులు మెకానిక్ బాబా, శ్రీను నాయక్, మహేష్, ఫరీద్, తహసిల్దార్ సిహెచ్ లలిత, ఏఈ అభిషేక్ పాల్గొన్నారు.

## లక్షల్లో జీతాలు విధులకు ఎగనామం

***మొదటిపేజీ తరువాయి...*** అమవాస్య ,పున్నానికి వచ్చి పోతూ తమ పూర్తి జీతాలు పొందుతూ తమ పిల్లలతో సుఖంగా జవితం గడుపుతుంటే కిందిస్థాయి సిబ్బంది మాత్రం రాత్రింబవళ్ళు విధులు నిర్వస్తున్న కొన్ని సార్లు విద్యుత్ అంతరాయం కలుగుతే చాలు అటు పై స్థాయి అధికారుల చేత ఇటు విద్యుత్ వినియేగదారుల చేత చీవాట్లు తప్పడం లేదనీ కొందరు కొంది స్థాయి సిబ్బంది ఆవేధన వ్యక్తం చేస్తూన్నారు.కిందిస్థాయి సిబ్బంది(ఆర్టీజన్లు)మాత్ర తమకు కేటాయించిన గ్రామాలలో ఏలాంటివిద్యుత్ అంతరాయం కలుగకుండా మళ్లి మండల ఎడ్క్వాటర్లో విధులు నిర్వయించాలి కాదు కూడదంటావో మెమోలు తప్పవు మరీ ఇదీ మండల స్థాయి బాస్ ఆదేశంమండల కేంద్రలో బీసి కాలనీలో ఇళ్ళ మద్యలో నుండి గత5 సంవత్సరాల క్రితం మేన్లైన్తో రెండూ మూడు ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు ఇది ఇండ్లకు వైరు తాకి ప్రమాదకరంగా ఉందండి తొలగించండి అంటూ పలమార్లు విద్యుత్ అధికారులకు ఆయా ఇంటి యజమానులు ఫిర్యాదు చేసిన ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపనచేయడమే తప్పా పనులు చేయడం లేదనే ఆరోపనలు ఉన్నాయి.ఇక చినుకు పడుతేచాలు మండలంలోని గ్రామాల ప్రజలు చీకట్లు చూడాల్సిందే విద్యుత్ అధికారులు అందుబాటులో లేకపోవడం ఉన్న వారు ఫోన్లు ఎత్తకపోవడం సర్వసాదరణంఅవుతుందనీ కొందరు విద్యుత్ వినియేగదారులు వాపోతున్నారు.ఇక గత నెల క్రితం సిరిపురం గ్రామ రైతు టమోట నారు విత్తి విద్యుత్లేక ఎండిపోయినట్లు కొందరు రైతులు తెలిపారు.కొందరు ఆర్టీజన్లు తముకు పోల్లు ఎక్కటానికి శక్తిలేకపోగా తమ జీతాలలోనుండి సగం జీతం ఇచ్చి సహాకులను పెట్టుకుని మరీవిధులు నిర్వయిస్తుంటే లక్షల జీతాలు పొందిన వారి సంగతేమిటనీ కొందరుమండల విద్యుత్ వినియేగదారులు గుసగుసలాడుతకుంటున్నారు.

## అందం..ఆనందం!- హేమలతా రెడ్డి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కల్చరల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి హేమలతా రెడ్డి ప్రపంచ సుందరీమణుల ను చూసి ఈ విధంగా స్పందించారు...అందాల తెలంగాణకు విచ్చేసిన ప్రపంచ సుందరీ మణులకు నా ప్రేమ వందనాలు...నా తెలంగాణ గాలి ఎంతో స్వచ్ఛమైనది ..నా తెలంగాణ మట్టి ఎంతో కమ్మనైనది..నా తెలంగాణ నీరు అమృతమైనది ..నా తెలంగాణ తల్లి ప్రేమ ఉన్నతమైనది ..తెలంగాణ మనుషుల బందాలెన్నో... బందాల వెనుక దాగివున్న ముచ్చట్లెన్నో .మైమరిచి పోలేని ప్రేమ అనురాగాలెన్నో..మనసుని కదిలించే మధురస్మృతులెన్నో !!తెలుసుకుందామని కలుసుకుందామని సంతసంతో ప్రపంచ సుందరీమణులు పోటికి వచ్చారు బంగారు తెలంగాణ కు సుందరీలు మరిచిపోలేరు నాతల్లి ప్రేమను... జన్మంత మధురమైన తీపి గుర్తులతో తెలంగాణ మట్టి తో మమతల బంధాలు తెలంగాణ నేల మీద అడుగు పెట్టిన ప్రపంచ సుందరీమనులకు మరపురాని తీపిగుర్తులు. ......అందుకే అన్నారు మహా కవి దాశరథి “నా తెలంగాణ కోటి రథనాల వీణ” అని... అందాల తెలంగాణ లో నేను స్త్రీ గా పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను.!!...హేమ లతా రెడ్డి తెలంగాణ బిడ్డ జి. హేమలత రెడ్డి

# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

○ లారీని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు ○ నలుగురు మృతి ఇద్దరు పరిస్థితి విషమం ○ 20 మందికి గాయాలు ○ విందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘటన ○ ఘటన సమయంలో బస్సులో నవదంపతులు ○ హైదరాబాద్ -బీజాపూర్ జాతీయ రహదారిపై ప్రమాదం



ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగిపోయి ప్రాణాలు కోల్పోయిన దృశ్యం.

**పరిగి,మేజర్ న్యూస్ (మే 20)**: నూతనంగా పెళ్లి జరిగిన పెళ్లి ఇంట్లో విషాద ఛాయలు అమలుకున్నాయి. కొత్తగా పెళ్లైనా మూడు రోజులకే ఆ పెళ్లి ఇంట్లో తీవ్ర విషాద సంఘటనలుంచితూ చేసుకున్నాయి. ఈ నెల 16వ తేదీన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికించేందిన యువకుడితో పరిగి పట్టణానికి యువతితో పరిగి పట్టణంలో ఓ ఫంక్షన్ హాలులో ఘనంగా వివాహం జరిగింది. తర్వాత విందు కార్యక్రమము కూడా పూర్తయింది. అనంతరం అమ్మాయి ఇంటి దగ్గర నిర్వహించే చిన్న విందులు కార్యక్రమానికి అబ్బాయి తరపువారు ప్రైవేట్ ట్రావెల్ బస్సులో సోమవారం రాత్రి చేరుకున్నారు. విందులో భోజనాలు పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణానికి 40 మందితో బయలుదేరారు. పరిగి దాటిన తర్వాత రంగాపూర్ గ్రామ శివారులో ఎదురుగా ఉన్న లారీని బస్సు ఢీ కొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో 4 గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిలో నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో 24 మందికి గాయాలు కాగా కొందరు పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందగా మిగతా వారు వికారాబాద్ పట్టణంలోని ఈశ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసుకుని పరిగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో మృతి చెందిన వారు.

### మృతుల వివరాలు:

పరిగి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు రంగారెడ్డి జిల్లాకు చెందినవారు ఉన్నారు. వారిలో 1. షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన మంగలి మల్లేష్ (35) పెళ్లి కొడుకు బావ, 2. షాబాద్ మండలం సోలిపేట్ గ్రామానికి చెందిన బాలమ్మ (60) పెళ్ళికొడుకు అమ్మమ్మ, 3. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామానికి చెందిన హేమలత (32). పెళ్ళి కొడుకు పిన్ని, 4.ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ కు చెందిన సందీప్ (28) పెళ్లి కొడుకు మేన బావ ఉన్నారు.

### రోడ్డు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే టీఆర్ఆర్....

పరిగి మండలం రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించి, పలువురు తీవ్రంగా గాయపడడంపై పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి : సీఎం రేవంత్

వికారాబాద్ జిల్లా రంగాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

### మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి..

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం నా మనసును చలింపజేసింది.

ప్రమాదంలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరం. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

### క్షతగాత్రుల వివరాలు :

1. నీరజ,
2. మోక్షిత,
3. కార్తీక్,
4. లక్ష్మి,
5. రమేష్,
6. సాత్విక్,
7. నరేష్,
8. నవనీత,
9. అరుణ,
10. సుజాత,
11. మమత,
12. సుజాత,
13. ప్రియాంక,
14. యూసఫ్ (బస్సు డ్రైవర్ )
15. రాములు,
16. ఆద్య శ్రీ,
17. శ్రీజ,
18. శ్రావణి,
19. సాహితీ,
20. ప్రణీత,
21. శ్రీ నిధి,
22. యాదమ్మ,
23. లక్ష్మమ్మ,
24. వడ్ల నరేష్ (ఫోటో గ్రాఫర్)
25. రాకేశ్,
26. సురేందర్,



లారిని ఢీ కొట్టడంతో నుజ్జునుజ్జు అయిన బస్సు.



ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన వ్యక్తి.

### మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే....



మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. తన నియోజకవర్గానికి చెందిన నలుగురు మృత్యువాతకు గురవడంతో తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆలయాభివృద్ధి విరాళదాత కేటీఆర్‌కు కురుమసంఘం నాయకుల సత్కారం

- బీరప్ప దేవాలయ గ్రిల్స్ ఏర్పాటుకు కల్లు తిరుపతిరెడ్డి రూ. 2లక్షల విలువైన ఇనుము విరాళం
- బీరప్ప ఉత్సవాల్లో పెద్దకురుమ, షెల్వోజీలకు రూ.25వేల విలువైన బంగారు చెవిపోగుల బహుకరించిన కల్లు తిరుపతిరెడ్డి
- విరాళదాత తిరుపతిరెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన కురుమసంఘం నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 20): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని బీరప్పస్వామి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటునిచ్చి భక్తుల సౌకర్యార్థం ఆలయంలో గ్రిల్స్ ఏర్పాటుకు 2లక్షల రూపాయల విలువైన ఇనుమును విరాళంగా అందజేసిన యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డికి మంగళవారం గ్రామకురుమంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామి ఉత్సవాలలో భాగంగా మంగళవారం గ్రామ కురుమసంఘం నాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు బీరప్ప ఉత్సవాల్లో భాగంగా పెద్ద కురుమ వస్పరి మల్లేష్, శెల్వోజీ బండ బీరయ్యలకు కల్లు తిరుపతిరెడ్డి 25వేల రూపాయల సొంత నిధులతో బంగారు చెవిపోగులను బహుకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆర్కపల్లి ప్రజలందరికి దక్కేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కాంగ్రెస్ పెద్దల సహకారంతో శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. గ్రామంలో ఆలయాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు కాస మల్లేష్ , బండ రాములు, బండ శ్రీశైలం, బండ పర్వతాలు, బండ చంద్రయ్య, గౌర బిక్కయ్య, బండ జంగయ్య, బండ మల్లేష్,, బండ పుల్లయ్య, బండ యాదయ్య, బన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగందనలో బీసి సేన కమిటీ ఎన్నిక



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 20) : కేశంపేట మండల పరిధిలోని లింగందన గ్రామంలో బీసి సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం బీసి సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప, కేశంపేట మండల అదద్యక్షుడు పురుషోత్తం గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిదిగా బీసి సేన జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్బంగా లింగందన బీసి సేన గ్రామ కమిటీ అద్యక్షుడిగా గొడుగు రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గండికోటి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా సత్యం గౌడ్, గొడుగు రమేశ్, కానుగు మహేశ్, భరత్, బాలకృష్ణ, నవీన్, సాయి, గుమ్మడయ్య , హరికృష్ణ, సాయిబాబ, రాజు, ఆనంద్ కమిటీ సభ్యులుగా ఎన్నిక య్యారు. అనంతరం బీసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ మాట్లాడుతూ బీసిలంతా ఐక్యమై తమ హక్కుల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసిలను కేవలం ఓటు బ్యాంకులుగా వాడుకుంటూ కాలం వెల్లదీస్తున్న వారికి సరైన గుణపాటం చెప్పడానికి బీసిలంతా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సేన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న డైరెక్టర్లు

- డబ్బులు తీసుకొని గోడ నిర్మించడం ఆ వాస్తవం
- మార్కెట్ అభివృద్ధికి రూ. 2కోట్ల 19 లక్షల నిధుల కోసం కృషి
- మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్
  డబ్బులు ఇవ్వాలని కొందరు డైరెక్టర్ల వేదింపులు
- కార్యాలయం కార్యదర్శి మహేందర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 20) ః మార్కెట్ కమిటీ డైరెక్టర్లంతా నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్ ఆరోపించారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెకర్లంతా తనపై కక్ష్య కట్టారని, నాపై ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మర్కెట్ కార్యాలయం దుకాణాల పక్కన గోడను డబ్బులు తీసుకొని కట్టించానని తనపై నిందలు వేయడం సరికాదన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయం కార్యదర్శి, చైర్మెన్ కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించడం మంచి పద్దతి కాదన్నారు. దుకాణాల పక్కన మలవిసర్జన, మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్వాసన వస్తుందని దుకాణదారుడు తమ దృషికి తీసుకురావడంతో గోడ నిర్మించామన్నారు. గత సమావేశంలో డైరెక్టర్లంతా తీర్మాణం చేయడంతోనే నిర్మించడం జరిగిందన్నారు. దుకాణదారుడి దగ్గర డబ్బులు తీసుకొని గోడ నిర్మించామని ఆరోపంచడం ఆ వాస్తవమని, డబ్బులు తీసుకున్న విషయాన్ని ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. ఇటీవల మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రూ. 98వేలు కార్యాలయం నిధులతో పాటు రూ. 50వేలు స్వంత డబ్బులతో టూర్ తీసుకెళ్లాడం జరిగిందన్నారు. డైరెక్టరలందరిని ప్రేమతో చూస్తే నాపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మార్కెట్ కార్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 2కోట్ల 19 లక్షల నిధులను ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో ప్రతిపాదనలు పంపనున్నట్లు, మార్కెట్ కార్యాలయం చుట్టూ ప్రహారిగోడ, దుకాణసముదాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో తమకు ఎలాంటి విభేదాలు, పంచాయితీలు లేవన్నారు. అందరం కలిసి పని చేసి మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, కార్యదర్శి మహేందర్ తదితరులు ఉన్నారు.

**డబ్బులు ఇవ్వాలని కొందరు డైరెక్టర్ల వేదింపులు ః కార్యదర్శి మహేందర్**

ప్రతి నెల డబ్బులు ఇవ్వాలని కొందరు డైరెక్టర్లు తనను వేదింపులకు గురి చేస్తున్నారని మార్కెట్ కార్యాలయం కార్యదర్శి మహేందర్ ఆరోపించారు. దుకాణదారుల నుంచి రూ. లక్ష వసూళ్లు చేస్తున్నారు...మీరు ఎక్కడ వసూళ్లు చేస్తున్నారో మాకు అంత తెలుసాని ప్రతి నెల తమకు కూడా డబ్బులు ఇవ్వాలని ఫోన్లు చేసి వేదిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

# శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

## –మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 20): వీరేశలింగం బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌వీఎల్‌బీఎస్ క్రికెట్ టోర్నమెంట్‌ను (బసవ ప్రీమియర్ లీగ్) సీజన్ 2 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంతో క్రీడాకారులను ప్రోత్సహించడం సంతోషించదగ్గ విషయమని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు కర్నే రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చాట్ల బ్రదినాథ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిరియం అనిల్, జిల్లా కోశాధికారి మాజీ మేడిపల్లి సర్పంచ్ దూది ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

## -ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 20 ) : షాబాద్ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా అన్నారు . మంగళవారం షాబాద్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘంలో సభ్యత్వం లేని వారు నూతనంగా సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా వృద్యాప్యబృతి కొరకు 65 సవంత్సరాల పైబడిన వృద్ధులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు అండగా సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు రాహుల్ గుప్తా. ట్రెజరర్ నీలం రవీందర్ గుప్తా , జిల్లా కార్యదర్శి చొక్కంపేట రాకేష్ గుప్తా, షాబాద్, పరూఖ్ నగర్ మండలాల అధ్యక్షులు. పాపిశెట్టి సాయిరాంగుప్తా. నారాయణ, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాసులు, ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షుడు మురళి, సంఘం సభ్యులు గడ్డం రమేష్ గుప్తా, ఉప్పు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మే 20) :ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ లు డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతాపార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం సమకూర్చాలని, రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం రైస్ మిల్లర్లు ముందుకు రాకపోవడంతో రైతులు చాలా అవస్థలకు గురవుతున్నారన్నారు. సత్వరమే ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరెడ్డి అర్జున్ గౌడ్, రాష్ట్ర బిజెపి క్రమశిక్షణా సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళ రమేష్, కొండ్రు పురుషోత్తం జిల్లా కౌన్సిల్ సభ్యులు అర్జున్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ సహకార బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్దేవ్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, కొంతం భాల్ రెడ్డి, రైతులు నక్క రవీందర్ గౌడ్, జ్ఞానేశ్వర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులారా జరభద్రం

- కాలు జారితే కాశీకే
- అడుగడుగునా గుంతలు
- బుద్ధారం వంతెనపై తేలిన రాడ్లు
- బిక్కుబిక్కుమంటున్న ప్రయాణికులు
- పత్తా లేని ఆర్ అండ్ బి అధికారులు



అప్పట్లో పెద్దేముల్ మండల బుద్దారం వంతెనను ప్రారంభోత్సవం చేసిన మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి (ఫైల్ ఫోటో)



పెద్దేముల్ మండల బుద్దారం వంతెన పై ప్రమాదంగా మారిన ఇనుప రాడ్లు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 20):** తాండూరు– సంగారెడ్డి ప్రధాన రహదారి అడుగడుగున గుంతల మయమైంది. పెద్దేముల్ మండల బుద్దారం వంతెనపై రాడ్లు తేలి ప్రమాదంగా మారింది. దీంతో ప్రయాణికులు బిక్కు బిక్కు మంటు అరచేతిలో ప్రాణాలు పెట్టుకోని ప్రయాణం కొనసాగిస్తున్నారు. చిన్న పాటి చినుకు పడితే గుంతలల్లో నీరు చేరి ఏ సమయంలో ఎమి జరుగుతుందో అంటు వహణదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పాలకులకు , అధికారులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదని పెద్దేముల్, కోటపల్లి, మారేపల్లి, నాగులపల్లి, మోమిన్‌పేట, మర్పల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. బుద్దారం వంతెనపై ఇనుప రాడ్లు లేలి , ప్రమాదం అంచుకు చేరిన కనీసం ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోక పోవడం, మరమ్మత్తులు చేయక పోవడం ఎంత వరకు న్యాయమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. తాండూరు నుండి 24 కిలో మీటర్ల కోటపల్లి వరకు రోడ్డు అడుగడుగున గంతలు పడటంతో రాత్రి ప్రయాణం చేసే ప్రయాణికులు అర చేతిల్లో ప్రాణాలు పెట్టుకోని ప్రయాణం చేస్తున్నామంటు న్నారు. రాత్రి వేళల్లో చిన్న ప్రమాదం జరిగిన ప్రాణాలు హరి అంటున్నారు, బుద్దారం వంతేన ప్రారంభం కాకముందే వంతెనపై ఇనుప రాడ్లు తేలిన కనీసం ఆర్అండ్‌బీ అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులకు కోట్ల రుపాయలు మంజురు చేస్తున్నామని చెప్పడం కాగిదాలకే పరిమితం తప్ప ఎక్కడ అభివృద్ది కనబడటం లేదని ప్రయాణికులు అంటున్నారు. గత రెండేళ్ల నుండి తాండూరు నుండి కోటపల్లి వరకు పడిన గుంతలను కనీసం మరమ్మత్తులు చేయక పోవడంతో అవి నేడు ప్రమాదంగా మారాయి. గత ప్రభుత్వం సమావేశాలకు సంబందిత అధికారులు వచ్చేదని, ఈ ప్రభుత్వం ఆర్అండ్‌బీ అధికారుల జాడలేదని ప్రజలు వాపోతున్నారు. గుండలు పడిన రోడ్ల పై, బుద్దారం వంతెన పై తేలిన రాడ్లతో ప్రయాణికుల ప్రాణాలు పోతే తప్ప మరమ్మత్తులు జరిగే ఆస్కారం కనబడటం లేదని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు.




రోడ్ల విషయాన్ని వివిధ గ్రామాల ప్రజలు మండల నాయకులకు విన్నవించిన లాభః లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గతంలో సర్పంచ్, ఎంపీటీసీలు కూడ మండల సర్వసభ్య సమావేశంలో సంబందిత అధికారులకు పలు మార్లు విన్నవించారు. వెంటనే బాగుచేయాలని కోరారు. కాని ఎక్కడ మరమ్మత్తులు జరుగగలేదు. కనీసం ఇప్పటికైన సంబందిత అధికారులు వర్షాలు ప్రారంభం కాక ముందే గుంతలను మరమ్మత్తులు చేయాలని పెద్దేముల్, నాగులపల్లి, గాజీపూర్, మారేపల్లి, గోపాల్‌పూర్‌చ రుద్రారంతో పాటు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



తాండూరు– కోటపల్లి మార్గంలో గుంతలు పడిన రహదారి

# తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (మే 20):** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర,జిల్లా కమిటీ పిలుపుమేరకు పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, కుల్కచర్ల మండల అధ్యక్షులు ఆంధ్రప్రభ పాత్రికేయులు పాండు ఆధ్వర్యంలో మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలో కుల్కచర్ల మండల కమిటీకి అనుబంధంగా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి మండల అధ్యక్షులుగా పాండు, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా కళ్యాణ్ కుమార్,కోశాధికారిగా నర్సింలు, కార్యదర్శిగా కుమార్,సంయుక్త కార్యదర్శిగా రాజేష్, కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్, విష్వేంద్ర చారి, శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే సంఘ నాయకులు చంద్రశేఖర్, రమేష్,విజయ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పాలిట సంజీవిని సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 20):** పేదల ఆరోగ్యం పాలిటీ సంజీవి నిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పటును ఇస్తున్నదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లికి చెందిన ముజూమిల్ అహ్మద్ కు ఎమ్మెల్యే తన నివాసంలో బిఆర్ఎ స్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయనిధి నుండి రూ.60,000 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అధునాతన వైద్య సేవలు పొందేం దుకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని అన్నారు. పేదలు మెరుగైన వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ అక్రమ్ అలీ, నసీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి' పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా...

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**యాలాల,మేజర్ న్యూస్ (మే20) :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్లలకు వరం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 75 మంది కల్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 75,08,700/- విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మంగళవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం లేదన్నారు. ఈకార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు జెక్కేపల్లి అమృతప్ప, మొగులప్ప డైరెక్టర్,మాజీ హాజీపూర్ సర్పంచ్ శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై రాజకీయ నేతలతో సమావేశం




**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 20):** కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల నేతలతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులకు తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ పలు సూచనలు తెలియజేశారు. 18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు -ఎం. సత్యనారాయణ, ఎం . సైదులు -సంఘం బలోపేతానికి కృషి చేయాలి

- యూనియన్ -నేతలు గణేష్, సురేష్, చంద్రశేఖర్

-టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్ష కార్యదర్శులుగా ఎ. గోపాల్, ఇ. బుచ్చన్న



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 20) : జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం. సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్ , సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణతో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ , జాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ. గోపాల్ , ఇ. బుచ్చన్న , ఉపాధ్యక్షులుగా ఇ. ప్రభాకర్, పి. నర్సింహా యాదవ్ , పి. మాధవ చారి, కోశాధి కారిగా ఎ . భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె. సతీష్ బాబు, పి. యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా ఆర్. జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మార్కెట్ అభివృద్ధిని అడ్డుపడుతున్న చైర్మెన్, కార్యదర్శి

-తక్‌పట్టిలు తీసుకోవాలని డైరెక్టర్ల డిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 20) ః చేవెళ్ల మార్కెట్ కార్యాలయాన్ని అభివృద్ధి చేయకుండా మార్కెట్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, కార్యాలయం కార్యదర్శి మహేందర్ అడ్డుపడుతున్నారని డైరెక్టర్లు తుమ్మలపల్లి జనార్ధన్, పడాల లలితరాములు, మల్లేష్, సత్యనారాయణ, నరేందర్ ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..చేవెళ్ల మార్కెట్ కార్యాలయంలో 25 దుకాణాలు ఉన్న రోజుకు రూ. 500 కూడా మార్కెట్ కార్యాలయంలో జమ కావడం లేదని మండిపడ్డారు. దుకాణాల నుంచి తక్‌పట్టిలు తీసుకోకుండా మార్కెట్ కార్యాలయ అభివృద్ధిని మార్కెట్ కమిటీ చైర్మెన్, కార్యాలయం కార్యదర్శి మహేందర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తెల్లకాగితలతో 30, 40 రూపాయలు వేసి ఇస్తున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం వాచ్‌మేన్ నియమిస్తే మార్కెట్‌కు ఎన్ని కూరగాయలు, ఎంత మంది దుకాణదారులు తక్‌పట్టిలు ఇస్తున్నారో తెలుస్తుందన్నారు. తక్‌పట్టిల విషయంపై పలుమార్లు కార్యదర్శిని అడిగిన కూడా సమాధానం ఇవ్వడం లేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్, కార్యాలయం కార్యదర్శిలిద్దరు కుమ్మక్కై అవినీతికి పాల్పడటంతోపాటు మార్కెట్ అభివృద్ధిని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒక్క ప్లెక్సీ కూడా ఏర్పాటు చేయలేదని, ఇదే విషయంపై చైర్మెన్‌ను అడిగితే తమకు సమావేశానికి కూడా పిలువలేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీని గుర్తించడం లేదని ఆరోపించారు.

# 25వ తేదీలోగా ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించాలి : జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 20 ) ఈనెల 25వ తేదీలోగా నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించాలని జిల్లా పరిషత్ సీఈఓ, కల్వకుర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ఆమనగల్లు మండలం మున్సిపాలిటీ తోపాటు తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల మండలాల అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సహకారంతో ఇండ్ల నిర్మాణానికి భూమి పూజలు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సీఈవో సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి, కడ్తాల్ ఎంపీడీవో సుజాత నాయక్, తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్, మాడుగుల ఎంపీడీవో వేజన్న, మున్సిపల్ కమిషనర్ శంకర్, హౌసింగ్ డిఇ సురేష్, ఎంపిఓ వినోద, ఏ ఈ అభిషేక్, అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో కుసుమ మాధురిఆమనగల్లు మండలానికి 335 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఆమనగల్లు మండలానికి ప్రభుత్వం 335 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. అందులో 112 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ లు నేడు మండలంలోని సీతారాం నగర్ తండాలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీకి 360 ఇండ్లు మంజూరు అయినట్లు కమిషనర్ శంకర్ చెప్పారు. అందులో నేడు 332 మంది లబ్ధిదారులకు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు అందజేసి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారని తెలిపారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

-జిల్లా అధ్యక్షులు గందె సురేష్‌గుప్తా -జిల్లా అధ్యక్షునికి చేవెళ్లలో సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 20) ః ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె సురేష్‌గుప్త అన్నారు. మంగళవాం చేవెళ్లలోని ఈశ్వరి బాంకెటల్‌లో ఆర్యవైశ్యం సంఘం మండల అధ్యక్షలు మలిపెద్ది వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులను పూలమాలలు, శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... ఆర్యవైశ్యులంతా ఐక్యమత్యంగా ఉండి రాజకీయంగా, వ్యాపారాల్లో రాణించాలన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్థికంగా వెనుబడి ఉన్న ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యం సంఘం మండల కోశాధికారి రమేష్‌గుప్తా, జిల్లా సభ్యులు శ్రీరామ్‌సత్యంగుప్తా, మామిడి భద్రసేనగుప్తా, చేవెళ్ల ఆర్యవైశ్యం సంఘం సభ్యులు ఉడుత రఘుగుప్తా, ఇంద్రసేనగుప్తా, మందుమూల శ్రీనివాస్‌గుప్తా, వీరేందర్‌గుప్తా, నాగారాజుగుప్తా, రెడ్డిశెట్టి రఘుగుప్తా, ప్రశాంత్‌గుప్తా, వీరేశంగుప్తా, కుంచం నవీన్‌గుప్తా, విజయ్‌గుప్తా, రమేష్‌గుప్తా, రవి కిరణ్‌గుప్తా తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి సుద్ధపల్లి బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 20): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన గ్యార కనకయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 19న సాయంత్రం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న భారత రాష్ట్రసమితి సుద్దపల్లి గ్రామ అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ మంగళవారం మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, మాజీ వైస్ ఎంపిపి బీరెల్లి రామస్వామి, గ్రామస్థులతో కలిసి గ్యార కనకయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొప్పుల శ్రీరాములు గౌడ్, గ్యార శ్రీకాంత్, పందుల శ్రీకాంత్ గౌడ్, కొప్పుల భరత్ గౌడ్, మృతుడి కుమారులు గ్యార రమేష్, గ్యార ఆంజనేయులు, గ్యార యాదయ్య పాల్గొన్నారు.

# గుబ్బంపల్లి ఊరచెరువులో చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( మే:21): మండల పరిధిలోని గుబ్బం పల్లి లో నీ ఉరచెరువు లో మంగళవారం నాడు సాయంత్రం చేపలు పట్టడానికి అదే గ్రామానికి చెందిన లింగ నీ లక్ష్మయ్య అనే వ్యక్తి మృతి చెందిన ట్టు స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లింగాన్ని లక్ష్మయ్య అనే వ్యక్తి మృతి చెందిన ట్టు మృతుని బార్య లక్ష్మ మ్మ తెలిపినట్టు ఎస్ ఐ తెలిపారు. గజ ఈతగాళ్లు ను రపించి మృత దేహాన్ని వెలికి తీయడానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.

## వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,

# నేరాల నియంత్రణే లక్ష్యం....

- నకిలీ విత్తనాల అమ్మకాలపైన ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 20):** వికారాబాద్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యమని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్లలో నమోదు అవుతున్న కేసులు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మరియు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంపై సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్ కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి సత్వర పరిష్కారానికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**కేసుల సత్వర పరిష్కారం:** పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, పాత కేసుల పురోగతిని సమీక్షించి, ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు.

**రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణ:**
జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరియు ఆత్మహత్యల వెనుక గల కారణాలను లోతుగా విశ్లేషించి, వాటిని తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు తరచుగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ కళాజాత బృందాలచే ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

**అక్రమ రవాణాపై ఉక్కుపాదం:**
ఇసుక, గుట్కా, మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలన్నారు.

**సీసీటీవీల ప్రాముఖ్యతపై అవగాహన :**
నేరాల నియంత్రణ మరియు దర్యాప్తులో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, వారి నివాసాలు మరియు వ్యాపార సంస్థల వద్ద స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.

**వారం చివరిలో ప్రత్యేక డ్రైవ్‌లు:**
వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించడానికి (డ్రంక్ & డ్రైవ్), బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని (ఓపెన్ బుజింగ్) నిరోధించడానికి, మరియు అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌లు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు.

**ఈ-పెట్టి కేసులపై ప్రత్యేక దృష్టి:**
ఈ-పెట్టి కేసుల నమోదు మరియు దర్యాప్తుపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బాధితులకు తక్షణ న్యాయం అందేలా చూడాలని సూచించారు.

**కోర్ట్ మానిటరింగ్ మరియు కన్విక్షన్ రేటు:**
కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించాలని, కేసులలో నేరస్తులకు శిక్ష పడే శాతాన్ని (కన్విక్షన్ రేటు) గణనీయంగా పెంచడానికి కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాసిక్యూషన్‌తో సమన్వయం చేసుకుంటూ, సాక్ష్యాధారాలను పకడ్బందీగా కోర్టు ముందు ఉంచాలన్నారు.

**మహిళల భద్రతకు పెద్దపీట:** మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, నిందితులపై తక్షణమే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షీ టీమ్స్ పనితీరును మరింత మెరుగుపరిచి, మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు.

**నకిలీ విత్తనాలపై పోలీస్ అధికారులు దృష్టి సరించాలి:**
ముఖ్యంగా రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ విత్తనాలు రాకుండా నిరోధించడానికి కఠినమైన నిఘా ఉంచాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మేవారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం కింద చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నకిలీ విత్తనాల సరఫరా మరియు అమ్మకాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఎరువులు మరియు విత్తనాల దుకాణాలపై దాడులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు.రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.తక్కువ ధరకు విత్తనాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మవద్దని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని రైతులకు సూచించారు. ఈ విధంగా, నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు.

**బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక నిఘా:**
త్వరలో రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ముఖ్యంగా పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి, ప్రజల సహకారంతో పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు టివి హనుమంత్ రావు,వికారాబాద్,పరిగి, తాండూర్ డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, డిసిఆర్‌బి డీఎస్పీలు, జిల్లా సీఐలు బి.భీమ్ కుమార్, ఎన్.శ్రీధర్ రెడ్డి, వెంకట్, రఘురాములు, సంతోష్ కుమార్, నాగేష్ ,జిల్లా ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేటి నుండి ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం

# 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ**



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 20):**నేటి నుండీ మూడు రోజుల పాటు ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఆ ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ 39వ వార్షిక బ్రహ్మో త్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మెన్ చెప్పారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉద్దెమర్రి శ్రీ విష్ణు, శివకేశవుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇట్టి బ్రహ్మోత్సవాలకు సహకరించేందుకు పలువురు దాతలు ముందుకు రావడం సంతోషకరమని దాతలపై ఆ భగవంతుని కరుణాకటాక్షాలు ఉంటాయని ఆమె అన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ కోరారు.



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి...

- ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించే బాధ్యత ఉపాధ్యాయులదే...
- ఐదు రోజులు టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (మే 20) :** ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కల్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లోని హై స్కూల్‌లో తాండూరు మండలానికి సంబంధించి ఎస్జీటీ ఉపాధ్యాయులకు 5 రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలపై, తల్లిదండ్రుల కు నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని దృష్టిలో ఉంచుకుని కొత్త పద్దతుల్లో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించే విధంగా బోధన చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్త ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాల న్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, ధారాసింగ్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, వేణు, యుపిఎస్ ఉపాధ్యాయులు నాగప్ప, జైపాల్ రెడ్డి, నర్సిరెడ్డి జొన్నల వినోద్ కుమార్, పలువురు పాఠ శాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు నైపుణ్యాలు పెంచుకోవాలి

**తెలుగు శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు ఎం.రాజు**



శిబిరాన్ని పరిశీలిస్తున్న పరిశీలకుడు.. రాజు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 20):** మారుతున్న విద్యావిధానాల నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ బోధనలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశీలకుడు ఎం.రాజు పేర్కొన్నారు.

మంగళవారం మల్లాపూర్ సమీపంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఐదు రోజుల తెలుగు సబ్జెక్ట్ వృత్యంతర శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– "ఉపాధ్యాయులు బోధనలో వినూత్నతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠ్యపుస్తకాలకే పరిమితమయ్యే బదులు, పాఠ్యేతర అంశాలను పరిచయం చేయాలి. విద్యార్థుల్లో సృజనశీలత, విశ్లేషణా శక్తి పెరుగుతుంది. అదే నాణ్యమైన విద్యకు పునాది" అని చెప్పారు.బోధనలో ఐఎఫ్పి, ఐసీటీ, దీక్ష యాప్ వంటివి సమర్థంగా వినియోగించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా అధ్యయనం చేస్తేనే విద్యావ్యవస్థలో అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.కోర్సు కోఆర్డినేటర్ అయ్యన్న, రాష్ట్ర వనరుల సమూహం సభ్యుడు భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎత్తున అక్రమ గంజాయి

## పట్టుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



- 58.88 కిలోల గంజాయి, కారు, ఐదు మొబైల్ ఫోన్లో స్వాధీనం
- ఐదుగురు నిందితులు అరెస్టు, రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 20) :** సులువుగా డబ్బులు సంపాదించాలని గంజాయి ఎక్కువధరకు విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. రూ.23,55,200ల విలువ చేసే 58.88 కిలోల గంజాయి, కారు, ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ లో మంగళవారం ఉదయం రంగారెడ్డి డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ధశరథ ఈ కేసు వివరాలను వెల్లడించారు. కర్నాటక రాష్ట్రం, బీదర్ జిల్లాకు చెందిన ఐదుగురు నిందితులు ముఠాగా ఏర్పడి గుట్టుచప్పుడు కాకుండ గంజాయిని రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీసులు ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 9న బ్రీజా కారు( కెఎ 39 ఎం 2162)ను అపి తనిఖీ చేశారు. అందులో 29 బండిల్స్ లో 58 కిలోల 88 గ్రాముల ఎండు గంజాయి లభించింది. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోని విచారించారు. కర్నాటక రాష్ట్రం, బీదర్ జిల్లా శంషేర్‌పూర్ వాడికి చెందిన గోవింద్ తప్సల్(34), గజానంద్(21), పవన్(25), ఆకాష్(32), ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన తారోత్ రాహుల్ (31)లుగా గుర్తించారు. ఐదుగురు ఒడిస్సా రాష్ట్రం, గణపతి జిల్లాకు చెందిన సుమన్ జన్ని వద్ద కిలో గంజాయికి రూ.1900లకు కొనుగోలు చేసి పూణేకు చెందిన అభిషేక్ కు కిలో గంజాయి రూ.5000లకు విక్రయించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో వారు బ్రీజా కారులో భద్రాచలం, సూర్యపేట పంతంగి టోల్ గేట్ మీదుగా ఓఆర్ఆర్ నుంచి పుణే రోడ్డులో వెళ్లాలనుకున్నారు. సోమవారం రాత్రి ఎక్సైజ్ పోలీసులు ఓఆర్ఆర్ ఘట్‌కేసర్ ఎగ్జిట్ నెంబర్ 9 వద్ద బ్రీజా కారును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిపారు. గంజాయితో పాటు కారు, ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను రిమాండ్ కు తరలించారు. ఒడిస్సాకు చెందిన సుమన్ జన్ని పుణేకు చెందిన అభిషేక్‌ను త్వరలో పట్టుకుంటామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ తెలిపారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ రవి, ఎస్ఐలు సంగీతరెడ్డి, నందిని, సిబ్బందిని ఆయన అభినందించి వారికి రివార్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులు తనిఖీ

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం



ధాన్యం కొనుగోలులో సూచనలు ఇస్తున్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( మే,20):**
జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహణ, సౌకర్యాలపై మంగళవారం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అదనపు జిల్లా కలెక్టర్ జేఎల్‌బీ హరిప్రియ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమర్షియల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, వ్యవసాయ అధికారిణి చంద్రకళ ఏదులాబాద్, మాదారం, మేడ్చల్ కేంద్రాలను పరిశీలించారు.

తనిఖీల్లో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించిన అధికారులు, తగిన సంఖ్యలో హమాలీలను నియమించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతులు వడ్లు తక్కువ సమయంలో గిట్టుబాటు ధరకు విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు ఇచ్చారు. రైతులతో మాట్లాడుతూ, తేమ, తాలు, మట్టిపెడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో రైతుల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచనలు ఇచ్చారు.

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న ఆకాల వర్షాల దృష్ట్యా, వాతావరణ సమాచారాన్ని వెదర్ ఫోర్కాస్ట్ యాప్ ద్వారా ముందుగా తెలుసుకొని, కేంద్రాల ఇన్‌చార్జ్‌ల ద్వారా రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించిన 48 గంటల లోపు వారి ఖాతాల్లో నేరుగా డబ్బులు జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



ధాన్యంను కల్లాలలో పరిశీలిస్తున్న అధికారులు

# మూఢ నమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న మంత్రగాళ్లు

## నమ్మి మోసపోవద్దని చెబుతున్న నిపుణులు




మంత్రం బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 20): విజ్ఞానంలో ప్రపంచానికే సవాల్ విసురుతున్న రోజుల్లో కొంత మంది మూఢ నమ్మకాలతో ప్రజలపై రుద్దుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం క్వార్టర్స్‌లో నివాసముండే ఓ వ్యక్తి తన నివాస గృహానికి ప్రధాన కూడలిలో చిన్న పిల్లలకు మంత్రం వేయబడునని బోర్డు పెట్టి ప్రచారం చేయడం వైద్య అధికారుల విజ్ఞానాన్ని ఎద్దేవ చేసినట్లు ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఈ బోర్డు ఎదురుగా ఓ ప్రైవేట్ ఆసుపత్రి కూడా ఉండటం విశేషం. ఇంత బహిరంగ ప్రదేశాల్లో ఇలా మూఢ నమ్మకాలను ప్రచారం చేస్తున్న వ్యక్తులపై అధికారులు తీసుకోకపోవడం హాస్యాస్పదమని పలువురు చెవులు కోరుక్కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి మూఢనమ్మకాలను ప్రజల్లో ప్రచారం చేసే ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దోమల నివారణకు చర్యలేవి...



మణికొండ మేజర్ న్యూస్ (మే 20)ః దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సీతారం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని గుడ్ మార్నింగ్ మణికొండలో భాగంగా స్థానిక సమస్యలు తెలుసుకుంటూ మంగళవారం అల్కాపూర్ టౌన్‌షిప్ స్వామి వివేకానంద పార్కు దగ్గర నుండి మొదలుకొని పరిసర ప్రాంతాలలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ముఖ్యంగా పందెం వాగు మురికి నీరు నెక్నాంపూర్ చెరువులో చేరకుండా ఎస్. టి.పి. ని ఏర్పాటుచేసి నేరుగా మూసిలో కలిపితే దొమల బెడద నివారణ కొంత మేరకు అవుతుందని, లేకపోతే ఈ దోమలతో ఇంట్లో నానా అవస్థలు పడుతున్నామని అన్నారు. జనాభా భాగా పెరగడంతో పురాతన కాలంలో వేసిన డ్రైనేజి సరిపోగా డ్రైనిజి పొంగి పోర్లుతుందని అధికారులు వీటిపై ఫోకస్ పెట్టాలని అన్నారు. మంచినీటి సమస్యలు, రోడ్ల సమస్యలు పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలల కిరణ్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, భానుచందర్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, ఆరిఫ్ మహమ్మద్, రమణమూర్తి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 20) : మహిళను అన్ని రంగాల్లో ముందుకు పోతూ ఆర్థికంగా ఎదిగినపుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. మంగ ళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో 30 మంది కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు దృవపత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రాహిం పాల్గొని మహిళలకు దృవపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. ముస్లిం, మైనారిటీ మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫెమీనా మహిళా మండలి నిర్వాహకురాలు ఆలియా సుల్తానా, నబీలా అమ్రిన్, మానస, అరుణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోసం పార్టీ
# నిరంతరం అండగా ఉంటుంది...

● పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవుల్లో ప్రాధాన్యత ఇస్తుంది ● పార్టీ కోసం మరింత కృషి చెయండి ● ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డిల వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు.

**తాండూరు ,మేజర్ న్యూస్(మే 20):** కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం అండదండగా ఉంటుంది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన అన్నారు.తాండూరు నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ సన్నాహాక సమావేశం మంగళవారం నాడు తాండూరు టౌన్ లోని తులసి గార్డెన్ లో జరిగింది.ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ పదవుల్లో కష్టపడ్డవారి కి, పార్టీ శ్రేణులకు,పార్టీ నేతలు సూచించిన వారికి ప్రభుత్వపథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తాము అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ ప్రాంతాల్లో సమావేశాలు పూర్తి చేసి పార్టీ కోసం కష్టపడ్డ వారి లిస్ట్ అధిష్టానం కు ఇస్తాము అని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలి అని అన్నారు తాండూరు ప్రాంతం తోపాటు జిల్లాలోని అన్నీ సెగ్మెంట్ లల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతన్నాయి అని అన్నారు.బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలు అని వారు ఎక్కడ ప్రజల్లో కనిపించడం లేదు అన్నారు.నిఘా సంస్థలు బీజేపీ పార్టీకి చెంచాగిరిగా పని చేస్తున్నాయి అని రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు. తాండూరును అన్నీ రంగాలలో అభివృద్ధి పరుస్తా అని,అన్నీ రకాల అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం నిధుల కేటాహింపులో తాండూరు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని అన్నారు. అన్నీ పథకాల యూనిట్స్ ను అధికంగా తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు మరింత కృష్ణ చేయాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వినోద్ రెడ్డి, పొక్స్ పర్సన్ నరేందర్, పార్టీ సీనియర్ నేతలు రమేష్ మహారాజ్, దారసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, బాల్ రెడ్డి, అభిబ్ లాల,ప్రభాకర్ గౌడ్,నారాయణ రెడ్డి, లక్ష్మరెడ్డి, నాగప్ప, మాధవ రెడ్డితో పాటు నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతుల్లో చైతన్యం.. శాస్త్రవేత్తల చొరవ

● పంటల రక్షణ, ఎరువుల వినియోగం, నీటి సంరక్షణపై సూచనలు



**కీసర, మేజర్ న్యూస్ (మే 20) :** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ కీసర వార్డు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, పరిశోధకులు రైతులకు విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో డా. జి. శ్రీదేవి, డా. మాధవి లతా, డా. సందీప్ కుమార్, ఎన్. విక్రమ్, ఎం. నిహాంక వంటి పీహెచ్.డి విద్యార్థులు, డీఈఓ రాజకుమార్ పాల్గొన్నారు.

**గట్లపై చెట్లు.. వేడి నుంచి పంటలకు కవచం**

పరిశోధన కేంద్రం డైరెక్టర్ డా. మాధవి లతా మాట్లాడుతూ గట్లపై టేకు, వెదురు, భైరిసిడియా వంటి చెట్లు నాటితే వేడి గాలుల నుండి పంటలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఇవి కలపకు ఆదాయం అందించడమే కాక కాలుష్యాన్ని కూడా తగ్గిస్తాయని వివరించారు.

**పురుగు మందులు జాగ్రత్తగా వాడండి - డా. శ్రీదేవి**

ఎంటోమాలజీ ప్రొఫెసర్ డా. జి. శ్రీదేవి మాట్లాడుతూ రైతులు పురుగు మందులను తక్కువ మోతాదులో మాత్రమే వాడాలని, పిచికారి చేసే సమయంలో పూర్తి భద్రతా దుస్తులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**యూరియా వినియోగం తగ్గించండి - విడతలుగా వాడండి**

ఎన్. విక్రమ్ మాట్లాడుతూ యూరియాను అధికంగా వాడితే చీడపీడలు, రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ఒక్కసారిగా కాకుండా 3-4 విడతలుగా అవసరమైనంత మాత్రాన వాడాలని సూచించారు.

**వర్షపు నీటికి నిల్వలు అవసరం డా. సందీప్**

డా. సందీప్ కుమార్ మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేసేందుకు వర్షపు నీరు భూమిలో ఇమిడేలా ఫార్మ్ పాండ్లు ఏర్పాటుచేసుకోవాలని, వాలుకు అడ్డంగా దుక్కులు వేసుకోవడం వల్ల నీటి నిల్వకు మేలు చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శుభకార్యాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి...



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ మే(20):** మోమిన్ పేట మండల కేంద్రంలో ని బి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పి. శ్రీకాంత్ గౌడ్ ,సంగీత దంపతుల కుమారులైన విశ్వజిత్ గౌడ్, వర్షిత్ గౌడ్ చిన్నారుల పుట్టు పంచల కార్యక్రమములో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వికారాబాద్ ,దారుర్, మర్పల్లి,కోటిపల్లి, మోమిన్ పేట్ మండల ప్రజా ప్రతినిధులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎన్.నర్సింహారెడ్డి, మోమిన్ పెట్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డబ్బాని వెంకట్,మోమిన్ పెట్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు డాకూరి శ్రీనివాస్ రెడ్డి, మర్పల్లి మాజీ జెడ్పిటిసి మధుకర్, కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాజీ వెంకటేశం,నాయకులు మల్లేశం, మైపాల్ రెడ్డి,శ్రీ రాములు, మల్లయ్యా, బుచ్చన్న,ఎల్లారెడ్డి, వీరేశం,మోహన్ రెడ్డి, మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలి



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 20):** వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. రైతులు వరి కోతలు కోసి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రైతులు కల్లాల దగ్గర ధాన్యాన్ని నిల్వ చేసుకొని పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఓ వైపు అకాల వర్షాలు, మరోవైపు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, బాబ్యానాయక్, ప్రవీణ్, నర్సింలు, రాజు నాయక్, పాండ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం ప్రారంభం...



**దోమ, మేజర్ న్యూస్ (మే 20):** దోమ మండల కేంద్రంలో శిక్షణ శిబిరాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని విద్యాధికారి వెంకట్ అన్నారు. దోమ మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ లో మండల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో పి.గ్యామా నాయక్ తో కలిసి విద్యాధికారి వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల్లో 100% విద్యను అందించే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఏ పాఠశాలలో అయినా మౌలిక వసతులు లేకపోతే కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐబీడీ వ్యాధికి ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో సమగ్ర చికిత్స - కొన్ని లక్షల మందిని ప్రభావితం చేస్తున్న పేగుల వ్యాధి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (ఐబీడీ)చాలామంది నోట ఇది వినిపిస్తుంది. దీర్ఘకాల వ్యాధి కావడంతో ఇది జీవనశైలినే మార్చేస్తుంది. దీనికి వెంటనే చికిత్స అవసరం. ప్రపంచవ్యాప్తంగా కోటి మంది, మన దేశంలోనే 15 లక్షల మంది ఈ వ్యాధి బాధితులున్నారు.క్రాన్స్ డిసీజ్, అల్సరేటివ్ కొలైటిస్ లాంటి సమస్యలతో కలిపి వచ్చే ఐబీడీని వెంటనే గుర్తిస్తున్నా,సామాజిక సమస్యల కారణం గా దీనిపై ఎవరూ పెద్దగా చర్చించడం లేదు. ఈ నెల 19న ప్రపంచ ఐబీడీ దినోత్సవం. ఈ సందర్భంగా దీనికి సరిహద్దులు లేవని, అందరం కలిసి సామాజిక అపోహలను తొలగిద్దామని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కలువల హర్ష సూచించారు.

ఐబీడీ చికిత్స కోసం ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఒక ప్రముఖ కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. అందులో మెడికల్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, ఐబీడీకి శిక్షణ పొందిన వైద్యులు, నర్సులు, డైటీషియన్లు, సైకాలజిస్టులు ఉన్నారు. దీనికి ప్రత్యేకంగా కేటాయించిన 20 పడకలు, అత్యాధునిక సదుపాయాలతో అనేకమంది రోగులకు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి అత్యాధునిక చికిత్సలు అందిస్తోంది. పలు జిల్లాల నుంచి వైద్యులు రోగులను ఇక్కడకు పంపుతున్నారు. ముఖ్యంగా ఈఎంఆర్ ఆధారిత ఫాలోఅప్ కార్యక్రమం ఉండడం, అందరికీ వ్యక్తిగత సంరక్షణ కోసం వారానికోసారి ఐబీడీ క్లినిక్ ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రత్యేకతలు. “ఐబీడీ అనేది కేవలం కడుపు సమస్యే కాదు. అది మన మొత్తం శరీరం, మనసునూ ప్రభావితం చేస్తుంది. కానీ దురదృష్టవశాత్తు, సమస్య తీరు,దాని లక్షణాలైన.. తరచు విరేచనాలు కావడం, కడుపునొప్పి, మలద్వారం నుంచి రక్తం కావడం, నీరసం వల్ల రోగులు దీని గురించి చివరకు కుటుంబ సభ్యుల కు కూడా చెప్పరు.మౌనంగా బాధను భరిస్తుంటారు. పేగు సంబంధిత సమస్యలంటేనే సమాజంలో ఉన్న చిన్నచూపు వల్ల ఐబీడీ గురించి కూడా మాట్లాడరు. దీని కారణాల గురించి కూడా అనేక అపోహలున్నాయి. ఇలా చెప్పకపోవడంతో వ్యాధిని గుర్తించడం ఆలస్యం అవుతుంది, వారు సమాజం నుంచి దూరమవుతారు, ఆందోళన, కుంగుబాటు లాంటి మానసిక సమస్యలు కూడా వస్తాయి. ఐబీడీ అనేది ఆహారం వల్లనో, పరిశుభ్రత లేకపోవడం వల్లనో వస్తుందని.. ఇది కేవలం అరుగుదల సమస్య అని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఐబీడీ అనేది ఒక ఆటోఇమ్యూన్ సమస్య. దానికి దీర్ఘకాలం పాటు చికిత్స అవసరం” అని డాక్టర్ హర్ష చెప్పారు. ఐబీడీకి ప్రస్తుతం కచ్చితమైన చికిత్స తెలియదు గానీ, దాన్ని మందులు, ఆహారంలోమార్పులు, మానసిక చికిత్స, నిపుణులతో క్రమం తప్పకుండా సంప్రదించడం ద్వారా దీన్ని చాలావరకు నియంత్రించవచ్చు. జీవనశైలిలో మార్పులు, ఒత్తిడిని అధిగమించడం, సహచరుల మద్దతు ముఖ్యమైనవి. ప్రత్యేకంగా స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రిలేషన్‌లో ఉన్న యువకులకు ఇది అవసరం. ఆహారంపై అవగాహన కూడా ముఖ్యం. మంట వచ్చినప్పుడు సులభంగా జీర్ణమయ్యే అన్నం, అరటిపండ్లు, ఉడకబెట్టిన కూరగాయలు తినాలి. కారాలు,వేపుళ్లు, ప్రాసెస్డ్ ఆహారాలు తినకూడదు. ఎవరికి వారికే ఆహారం మారుతుంది కాబట్టి, డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

అసలు అన్నింటికంటే ముందు మౌనం వీడాలి. బహిరంగంగా చర్చించాలి. అది క్లినిక్‌లో అయినా, తరగతుల్లో అయినా, కార్పొరేట్ ఆఫీసుల్లో అయినా. ఐబీడీ గురించి మాట్లాడితే అపోహలు పోతాయి. సానుభూతి పెరుగుతుంది. రోగులు చికిత్స పొందడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం వస్తుందని డాక్టర్ హర్ష వివరించారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

**- ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రు.26వేలు ఇవ్వాలి.. 10వేలు పెన్షన్ చెల్లించాలి**

**- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి**

కాప్రా, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ అమలవుతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయి, బిక్షాటనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అన్నారు. మంగళవారం కుషాయిగూడ మార్కెట్ ఆవరణంలో దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస స్థిర వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వారిని 3వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులను కల్పించాలని కోరారు.

లేబర్ కోడ్స్ అమలు అవుతే రోజుకు 12 గంటల పనివేళలు విధించే ప్రమాదం ఉందని, కార్మిక హక్కులు హరించకపోతావని ఆమె హెచ్చరించారు. అలాగే, ఎన్ఆర్‌హెచ్ఎం స్కీమ్‌కు కేటాయించే బడ్జెట్ పెంచాలని కోరుతూ, డిమాండ్లు



నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్వేతా, అన్నపూర్ణ, స్వర్ణ, అనురాధ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# వీ హబ్‌తో గీతం అవగాహనా ఒప్పందం






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యవస్థాపకుల కోసం నెలకొల్పిన వీ హబ్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ర్యాంప్ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల పనితీరును పెంచి, వాటిని వేగవంతం చేయడం) చొరవను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఈ అవగాహన కుదరడం విశేషం. ఈ సహకారం మహిళలు నడిపే సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలు) ముందుకు తీసుకెళ్లడంలో, ఈ ప్రాంతం అంతటా వారి వృద్ధిని వేగవంతం చేయడం లో ఒక కీలకమైన ముందడుగును సూచిస్తోంది. మహిళా వ్యవస్థాపకులకు వారి వెంచర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన వనరులు, మార్గదర్శనం, అందుకు అనుగుణమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ కింద ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపక కేంద్రమైన వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) దీనిని నిర్వహించనున్నది.ఈ అవగాహనా ఒప్పందంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కృతి గుప్తా, వీ హబ్ డైరెక్టర్ (సామాజిక ప్రభావం, వ్యవస్థాపకత) జాహిద్ అఖ్తర్ షేక్ లు సంతకాలు చేశారు. వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్ ఈ కార్య క్రమాన్ని అమలు చేయడంలో కీలక కార్యా చరణ పోషిం చడమే గాక, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెం



పొందించడం లో గీతం చురుకైన పాత్రను పునరుద్ఘాటిస్తారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ సీఈవో పి.సీత, వీడీసీ కోచ్ లు, ఈ-క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, బీబీఏ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీ హబ్, తెలంగాణ ప్రభుత్వంతో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్య, వ్యవస్థాపకత, సహకారం ద్వారా సమ్మిళిత, వినూత్న, స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# ఆఫీక్స్ హైదరాబాద్‌లో తొలి లగ్జరీ కో-వర్కింగ్ స్పేస్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆఫీక్స్, హైదరాబాద్ వాణిజ్య కేంద్రమైన కామర్జోన్ రాయదుర్గం లో 12వ అంతస్తులో వారి ఫ్లాగ్‌షిప్ కేంద్రాన్ని ప్రారంభించింది. అద్భుతమైన దుర్గం చెరువు దృశ్యాలతో సుంద రంగా అలంకరించిన ఈ లగ్జరీ వర్క్‌స్పేస్ ప్రపంచ డిజైన్ ప్రమా ణాలు మరియు స్థానిక ఆలో చనలను సమ్మిళితం చేస్తుంది. “మీ పనిలాగే ఆకట్టుకునే లగ్జరీ వర్క్‌స్పేస్”గా నిలిచేందుకు ఆఫీక్స్ కార్యాచరణ, ఆతిథ్య-ఆధారిత సేవలు కలిపిన సౌకర్యాలతో వినియోగదారులకు 100 చదరపు అడుగుల ప్రాంగణాలు అందిస్తుంది, ఇది భారతీయ పరిశ్రమ సగటు కంటే రెట్టింపు స్థాయి. యుకె, యూరప్, భారతదేశం అంతటా అనుభవం కలిగిన బృందం నేతృత్వంలో, ఆఫీక్స్ అంతర్జాతీయ స్థాయిలో ఆఫీస్ పరిష్కారాలను అందిస్తోంది. వారు వ్యక్తిగత యాక్సెస్ నియంత్రణ, అంకితమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ సూట్‌లు, మొబైల్ యాప్ ద్వారా సౌకర్యవంతమైన బుకింగ్, బ్రూటిఫుల్ కాఫీతో ప్రత్యేక ఇన్-హౌస్ ఆర్టిసన్ కేఫ్ వంటి సేవలను అందిస్తున్నాయి. నెట్‌వర్కింగ్, ఈవెంట్స్, జీవనశైలి కోసం సహకార లాంజ్, బాల్కనీ డెక్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో 2025 క్యూ1లో 1.82 మిలియన్ చదరపు అడుగుల నికర కార్యాలయ స్వీకరణ నమోదై, గత ఏడాది కంటే రెట్టింపు పెరుగుదలతో సౌకర్యవంతమైన వర్క్‌స్పేస్‌లకు డిమాండ్ పెరిగింది. సింబియాంట్ గ్రూప్ మద్దతుతో ఆఫీక్స్ బెంగళూరు, చెన్నై, ముంబై, పూణేలో విస్తరించి ఈ సంవత్సరం అంతర్జాతీయంగా కార్యకలాపాలు ప్రారంభించే ప్రణాళికతో ఉంది. సహ వ్యవస్థాపకులు దేవాంషికా బాజ్‌పాయ్, మాన్వికా గోపతి మాట్లాడుతూ, డిజైన్, సేవ, సాంకేతికత మేళవింపుతో ఆధునిక నిపుణులకు సరిపోయే వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యం అని పేర్కొన్నారు. ఆఫీక్స్ సరళమైన సభ్యత్వాలు, హాస్పిటాలిటీ-గ్రేడ్ సేవలతో లగ్జరీ ఉత్పాదకత ప్రదేశంగా ఉండేందుకు కృషి చేస్తోంది.

# సామాజిక సేవా రత్న..మేరీ మాదిగ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న,బీ దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. ఉద్యమ నేత మేరీ మాదిగకు సామాజిక సేవా రత్న అవార్డు ప్రధానం చేశారు.మేరీ మాదిగ నా ఉద్యమ అనుభవాలను తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను అందుకున్నా ఎమ్ఆర్పియస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి

పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించింది తన

తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న

యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించారు. ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్చవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025 బీతెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ కి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ కి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం, తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# వైద్యాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలి


● జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వై .వెంకటరమణ

సమావేశం లో మాట్లాడుతున్న డి ఎం ఎచ్ ఓ డా . వై వెంకట రమణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 20 ):** జిల్లాలో పనిచేస్తున్న అన్ని ప్రాథమిక కేంద్రాల వైద్యులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో పనిచేస్తున్న ఎం ఎల్ ఎచ్ పై లు విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పి లకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధులకు సమయానికి హాజరు కావాలని గ్రామాలలో ఉన్న పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఒక మంచి సదుద్దేశంతో పల్లె దవఖానాలో వైద్యులను నియమించడం జరుగుతుందన్నారు. మీరందరూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, కీటక జనత వ్యాధులు వంటి వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి మరియు ప్రజలకు అందించిన సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సిన ఆ వశ్యకత గురించి తెలుపడం జరిగింది. అంతేగాక ప్రస్తుతం ఎండాకాలం కారణంగా ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా అవగాహన కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీకి వెళ్లే వారు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల వారీగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, సాధారణ ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో తిరగవద్దని తప్పనిసరి అయితే తలపై తెల్లటి వస్త్రం ధరించడం, టోపీ పెట్టుకోవడం, గొడుగు రక్షణలో ఉండడం, శరీరంపై వదులుగా ఉండే కాటన్ వస్త్రాలు ధరించడం, తరచుగా నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రావణాలు తరచుగా తాగాలని ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్లకు స్టాక్ నిర్వహణ మరియు పంపిణీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా హోదా మార్పు చేసినందున ఫార్మసిస్ట్ అసోసియేషన్ వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని శాలువతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ జీవరాజ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ బి బి జానీ, డాక్టర్ నిరోషా, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ నిఖిల్, డిప్యూటీ డెమో . శ్రీనివాసులు, స్టాటిస్టికల్ అధికారి నాగమల్లేశ్వరరావు, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇన్చార్జ్ రవీందర్రెడ్డి, శివశంకర్, జిల్లా పరిధిలో పనిచేస్తున్న అందరూ ఫార్మసీ ఆఫీసర్లు, పల్లె దవఖానాలలో పనిచేస్తున్న ఎం ఎల్ ఎచ్ పై లు, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తన దుకాణాలకు తనిఖీ

## చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి...



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ మే(20):**
మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఎరువుల విత్తన దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వానకాలం సాగు సీజన్ ముందు ఉన్నందున ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి లైసెన్సులు స్టాక్ రికార్డులను షాప్ లో ఉన్న విత్తనాలను ఎరువులను పరిశీలించారు.ఎరువుల దుకాణదారులు నకిలీ విత్తనాలు అమ్మకుండా మేలు రకం విత్తనాలు అమ్మాలని సూచించారు.వ్యాపారస్తులు రైతులను మోసగించే ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వం నిర్దేశించిన విత్తనాలు ఎరువులు సక్రమంగా అమ్మలని తెలిపారు. ప్రతిరోజు ఫర్టిలైజర్ మరియు విత్తనాల నిల్వల వివరాలను మండల వ్యవసాయ అధికారి ద్వారా ప్రభుత్వానికి నివేదించవలసింది గా తెలిపారు. అనంతరం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూపతి ,జయశంకర్ వ్యవసాయ విస్తరణ అధికారులు పెంటయ్య, చంద్రిక, శశాంక్ పాల్గొన్నారు.



# కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ జాతరలో

# మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు...

▶ ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 20 ):** తాండూరు మండల పరిధిలోని కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి.భక్తుల తమ మొక్కులను తీర్చుకుంటూ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.కోరిన కోరికలు తీర్చే అమ్మవారికి కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు వచ్చి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ చైర్మన్ నవీన్ రెడ్డి పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు.అంతేకాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సౌకర్యం, స్నానపు గదులు ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు.వారితోపాటు మాజీ సర్పంచ్ సాయిలు, డైరెక్టర్లు, బైండ్ల రాజు, లాలయ్య గౌడ్, లాల్య నాయక్, చెవిటి లక్ష్మి, ఈశ్వరమ్మ, పెద్దింటి శాంతప్ప,దేవాదాయ శాఖ ఈవో శేఖర్ గౌడ్ పాల్గొని భక్తులకు ఇలాంటి సౌకర్యం కలగకుండా దగ్గరుండి చర్యలు చేపట్టారు.

